



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

శనివారం 21 జూన్ 2025

పేజీలు - 10


# తగ్గేదే లే

## అదే.. కుర్చీ రచ్చ



**మేయర్ సురేష్‌బాబు - ఎమ్మెల్యే మాధవీరెడ్డి మధ్య కొనసాగుతున్న ఆధిపత్యపోరు**

**కోర్టు ఆదేశాల మేరకు కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించాలని మేయర్ పట్టు**

**కాన్ఫరెన్స్ హాలుకు తాళం వేసిన అధికారులు**

**అయినా వైసీపీ కార్పొరేటర్లతో హాలు ఎదుటే మేయర్ సమావేశం**

**మీటింగ్ హాలులో కూర్చుండిపోయిన ఎమ్మెల్యే మాధవీరెడ్డి, కమీషనర్ మనోజ్‌రెడ్డి అధికారులు**

**పోడియంపై మేయర్ పక్కన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీట్లు తనకు తెలియకుండా ఏలా ఏర్పాటు చేస్తారని మేయర్ ఆగ్రహం**

**ఉన్నతాధికారుల సూచనతోనే ఏర్పాటు చేశామంటున్న అధికారులు**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప నగరపాలక సంస్థలో రచ్చ కొనసాగుతూనే ఉంది. సర్వసభ్య సమావేశంలో కుర్చీ వివాదం ఎపిసోడ్ సాగుతూనే ఉంది. మేయర్ సురేష్‌బాబు - కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు ఎవరికి ఎవరు తగ్గడం లేదు. ఇరువురి మధ్య ఆధిపత్యపోరు సాగుతూనే ఉంది. గత రెండు సమావేశాలకు ఎమ్మెల్యే మాధవీరెడ్డికి కుర్చీ లేకుండా చేయడంపై తీవ్ర వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. దీంతో ఈ వివాదం చిలికిచిలికి గాలివానలా మారింది. అయితే దీనికి చెక్‌పెట్టే దిశగా అధికారులు తాజా సమావేశానికి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కుర్చీలను అధికారులు ఏర్పాటు చేశారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డితో పాటు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీలు రాంగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డికి కుర్చీలు ఏర్పాటు చేశారు. మధ్యలో మేయర్ కుర్చీ ఉండగా.. దానికి ఇరువైపులా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూర్చొనేందుకు కేటాయించారు. కానీ దీనికి మేయర్‌తో పాటు మెజారిటీ సభ్యులు అంగీకరించడం లేదు.

2లో



టీడీపీ కార్పొరేటర్లతో మీటింగ్ హాలులో కూర్చున్న ఎమ్మెల్యే మాధవీరెడ్డి

## ఉన్నత విద్యకై విద్యార్థినుల వెంపర్లాట

**రాజుపాలెంలో రెండు కళాశాలు రద్దు**

**వెల్లాల సీట్లకై విద్యార్థినుల పరుగులు**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కో ఎడ్యుకేషన్ ఒక మహిళ జూనియర్ కళాశాల రద్దు కావడంతో పుణ్యక్షేత్రమైనవెల్లాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల జూనియర్ కళాశాల సీట్లకై విద్యార్థినిలు పరుగులు తీస్తున్నారుఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద తరగతుల కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్య భారంగా వరిగణమిస్తోంది ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించాలంటే సదుర ప్రాంతాలు ప్రొద్దుటూరు పట్టణానికి వెళ్లాల్సి వస్తుంది మండల కేంద్రమైన రాజుపాళెం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 గాను గత ఏడాది కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలనుప్రారంభించారు ఈ ఏడాది ఈ కళాశాల రద్దయింది. ఈ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంసిఈసి గ్రూప్ కింద11 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు ఈ విద్యార్థులు రెండవ సంవత్సరం ఇంటర్ విద్యకు ప్రమోట్ కావాల్సి ఉంది కళాశాల రద్దు కావడంతో ఈ విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది గత ఏడాది కొర్రపాడు గ్రామంలో బాలికల జూనియర్ కళాశాలను మంజూరు చేశారు ఆ కళాశాలను ప్రారంభించలేదు మండలంలో 8 జడ్పీ హైస్కూల్ రెండు ప్రైవేటు ఉన్నత పాఠశాలు ఉన్న జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది సమాజంలో ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి సదుర ప్రాంతాలకు బాలికలను ఉన్నత విద్యకు పంపాలంటే తల్లిదండ్రులు వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఉంటే అంత ఇబ్బందిగా ఉండదని అంటున్నారు వెల్లాల పుణ్యక్షేత్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ..మిగతా 2పేజీలో

## జిల్లా అంతటా ఉత్సవ వాతావరణంలో యోగా



**మీడియాతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**11వ అంతర్జాతీయ యోగ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వాములై విజయవంతం చేయండి**

**జిల్లా లో 5796 మంది శిక్షకుల ద్వారా 5.65 లక్షల మందికి శిక్షణ**

**జిల్లాలో దాదాపు 9.96 లక్షల పైగా యోగాంధ్ర మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ల నమోదు**

**జిల్లా వ్యాప్తంగా 5796 వెన్యూలు ఏర్పాట్లు**

కడప బ్యూరో - మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న ఉత్సవ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగాదినోత్సవం మిగతా 2పేజీలో

## రవాణా శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

వార్త 8 పేజీలో

## అదుపుతప్పి లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు

4లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం
21 జూన్ 2025

## ఉన్నత విద్యకై విద్యార్థినుల వెంపర్లాట

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్**

బాలికల జూనియర్ కళాశాలను ఎస్సీ వర్గాలకు చెందిన బాలికల ఉన్నత విద్య కోసం నిర్వహిస్తూ వస్తున్నారు అందులో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీకి40 బైపిసి గ్రూపుకు 40 అడ్మిషన్లు ఉన్నాయి అందులో ఎస్సీ వర్గానికి చెందిన బాలికలకు 70 సీట్లు ఎస్టిలకు5బీసీలకు4 ఓసీలకు 1అడ్మిషన్లు కేటాయిస్తారు గత ఏప్రిల్ నెలలోనే ఈ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసించడానికి బాలికలకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు అందులో మెరిట్ ఆధారంగా బాలికలను ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ఎంపిక చేస్తారు ఎస్సీ ఎస్టిబిసి ఓసి వర్గానికి చెందన బాలికలకు అడ్మిషన్లు మెరిట్ ఆధారంగా కేటాయించడం జరుగుతుందని సంబంధిత గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు అయితే ఇక్కడ ఇంటర్ ప్రథమ సంవత్సరం సంవత్సరం అడ్మిషన్ పొందాలంటే సిఫారసులకే ప్రాధాన్యత ఇస్తున్నారని బాలికల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి ఆర్థికంగా వెనుకబడినఎస్సీ వర్గానికి చెందిన బాలికలను ఉన్నత విద్యకు సదుర ప్రాంతాలకు పంపించాలంటే పేద కుటుంబాల వారికి భారంగా మారుతోంది ప్రైవేటు పాఠశాలలో లక్షలాది వేలాది రూపాయల ఫీజులు చెల్లించి ఉన్నత విద్యకు పంపాలంటే ఆర్థిక స్థోమత లేక బాలికల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు రాజుపాళెంమండలానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మండలానికి చెందిన బాలికలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లలో ప్రాధాన్యత కల్పించాలని ఇక్కడి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు వేరే ప్రాంతాల నుంచి వచ్చే వరకే అడ్మిషన్లు దొరుకుతున్నాయి కానీ ఇక్కడి వారికి అడ్మిషన్లలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు బాలికలను ఉన్నత చదువులకు దూరం చేయాలనితల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ బైపీసీ గ్రూపులకు అదనంగా సీట్లు కేటాయించాలని బాలికల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 26 న దేవాదాయ భూముల కౌలుకు వేలం

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నీలాపురం గ్రామంలో వెలసిన కోన వల్లభరాయస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములు ఈ నెల 26న కౌలుకు వేలం వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ ఫణి సుజయశీల పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆలయ భూములను 2025 నుంచి 2027 వరకు మూడు సంవత్సరాల హక్కు పొందడానికి వీలు కల్పించడం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు వేలం షరతుల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# అదే.. కుర్చీ రచ్చ!

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్**

కడప నగరపాలక సంస్థలో రచ్చ కొనసాగుతూనే ఉంది. సర్వసభ్య సమావేశంలో కుర్చీ వివాదం ఎపిసోడ్ సాగుతూనే ఉంది. మేయర్ సురేష్‌బాబు – కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు ఎవరికి ఎవరు తగ్గడం లేదు. ఇరువురి మధ్య ఆధిపత్యపోరు సాగుతూనే ఉంది. గత రెండు సమావేశాలకు ఎమ్మెల్యే మాధవీ రెడ్డికి కుర్చీ లేకుండా చేయడంపై తీవ్ర వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. దీంతో ఈ వివాదం చిలికిచిలికి గాలివానలా మారింది. అయితే దీనికి చెక్‌పెట్టే దిశగా అధికారులు తాజా సమావేశానికి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కుర్చీలను అధికారులు ఏర్పాటు చేశారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డితో పాటు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీలు రాంగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డికి కుర్చీలు ఏర్పాటు చేశారు. మధ్యలో మేయర్ కుర్చీ ఉండగా.. దానికి ఇరువైపులా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూర్చొనేందుకు కేటాయించారు. కానీ దీనికి మేయర్‌తో పాటు మెజారిటీ సభ్యులు అంగీకరించడం లేదు. దీంతో శుక్రవారం జరగాల్సిన సమావేశం కూడా వివాదస్పదమైంది. కౌన్సిల్ సమావేశం హాల్లో ఎమ్మెల్యే మాధవిరెడ్డి, కమిషనర్ మనోజ్ రెడ్డి, మున్సిపల్ అధికారులు కూర్చోగా, కాన్ఫరెన్స్ హాల్లోనే సమావేశం నిర్వహించాలని మేయర్ సురేష్‌బాబు పట్టుబట్టి కార్పోరేటర్లతో తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. కానీ అధికారులు కాన్ఫరెన్స్ హాలుకు తాళం వేయడంతో మేయర్ కమీషనర్ తీరును నిరసిస్తూ కాన్ఫరెన్స్ హాలు బయటే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి పలు తీర్మానాలు ఆమోదించారు. దీంతో గందరగోళం నెలకొంది. కడప నగర పాలక సంస్థ వివాదాలకు కేంద్రంగా మారింది. సర్వసభ్య సమావేశాలు సజావుగా సాగడం లేదు. సమావేశంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి కూర్చీ వేయకపోవడంతో మొదలైన వివాదం తారాస్థాయికి చేరింది. శుక్రవారం కడప కార్పొరేషన్ సమావేశం ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా..మధ్యాహ్నం వరకు కూడా ప్రారంభం కాలేదు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కాన్ఫరెన్స్ హాల్లోనే సమావేశం నిర్వహించాలని కొంత మంది కార్పోరేటర్లు లేఖను కమిషనర్ కు పంపారు. ప్రతిగా కమిషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ సెక్రటరీ రాజశేఖర్, ఆడిషనల్ కమిషనర్ రాకేష్‌లు మేయర్ సురేష్‌బాబు దగ్గరకు వెళ్లి కౌన్సిల్ సమావేశం హాల్లో జరిగే సమావేశానికి రావాలని కోరారు. కాన్ఫరెన్స్ హాల్లో సమావేశాన్ని నిర్వహించకుండా కౌన్సిల్ హాల్లో ఎలా నిర్వహిస్తారని మేయర్ ప్రశ్నించారు. పది రోజుల కింద అజెండా కాపీ సభ్యులకు సర్వ్ చేసినప్పుడు మున్సిపల్ కార్పోరేషన్ ఆవరణంలో సమావేశం జరపాలని నిర్ణయించామని మేయర్ స్పష్టం చేశారు. కమిషనర్ తనతో సంప్రదించకుండా కౌన్సిల్ సమావేశపు హాల్లో సమావేశం నిర్వహించేందుకు ఎలా నిర్ణయిస్తారని మండిపడ్డారు. ఎక్స్ అఫిసియో మెంబర్లకు మేయర్ పక్కన కుర్చీలు వేయడం ఏమిటని అభ్యంతరం తెలిపారు. దీనికి అడిషనల్ కమీషనర్ రాకేష్ చంద్ర సమాధానం ఇస్తూ సంప్రదాయం, ఆనవాయితీ, కొన్ని సంవత్సరాలుగా



జరుగుతున్న పద్దతి ప్రకారం మున్సిపల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కుర్చీలు వేశామని తెలిపారు. పైగా కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించేందుకు సరైన వసతులు లేకపోవడం వల్ల నిర్వహించలేకపోయామని తెలుపుతూ రెగ్యులర్‌గా జరిగే కౌన్సిల్ సమావేశం హాల్లోనే సమావేశం నిర్వహించాలనే ఆలోచనతో చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ వివాదం జరుగుతుండగానే కార్పొరేషన్ అధికారులు కాన్ఫరెన్స్ హాలుకు తాళం వేశారు. దీంతో మేయర్ సురేష్ బాబు మున్సిపల్ కమిషనర్ వైఖరిని నిరసిస్తూనే కాన్ఫరెన్స్ హాల్ బయట 38 మంది వైసీపీ కార్పోరేటర్లతో నగర పాలక సర్వసభ్య సమావేశం నిర్వహించి అజెండాలోని పలు అంశాలను ఆమోదించి మరికొన్ని అంశాలను తిరస్కరించారు.

**మీటింగ్ హాలులో ఎమ్మెల్యే..**

మీటింగ్ హాలులోకి వైసీపీ కార్పొరేటర్లు రాలేదు. కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి మాత్రమే వచ్చి తన స్థానంలో కూర్చున్నారు. ఎమ్మెల్యేతో పాటు కమిషనర్ మనోజ్‌రెడ్డి, కార్పొరేషన్ అధికారులు కౌన్సిల్ సమావేశ మందిరంలో కూర్చోవడంతో సమావేశం నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు మేయర్ వద్దకు వెళ్ళి నచ్చచెప్పినా కోర్టు తీర్పు ప్రకారమే కాన్ఫరెన్స్ హాలులో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో అధికారులు ఏమీ చేయలేక నిస్సహాయత వ్యక్తం చేశారు. సమావేశం నిర్వహణపై మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ కమిషనర్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాను కార్పోరేషన్ ఆవరణలో సమావేశం జరపాలని చెప్పినప్పుడు తనతో కమిషనర్ చర్చించ కుండా రాత్రికి రాత్రి కౌన్సిల్ సమావేశం హాల్లో సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకొని నియంతగా వ్యవహరించారని మండిపడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలు బీగాలు ఇవ్వాలని కోరుతున్నా స్పందించ లేదన్నారు. హడావిడిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారన్నారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సజావుగా సాగేలా గట్టి పోలీసు బందోబస్త ఏర్పాటు చేయాలన్న వైసీపీ కార్పోరేటర్ల విన్నపం దృష్ట్యా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జిల్లా అంతటా ఉత్సవ వాతావరణంలో నేడు యోగా

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించామన్నారు. జిల్లాలో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను వివిధ థీమ్‌లతో నిర్వహించి ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగో ప్రధాన పర్యాటక కేంద్రాలైన ఒంటిమిట్ట, సిద్ధవటం, శిల్పారామం, గండి కోటలలో భారీ ఎత్తున 5వేలమందితో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అలాగే పాత్రికేయులకు డాక్టర్స్, పోలీస్, వివిధ వర్గాలకు ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,796 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5.65 లక్షల వేల మందికి యోగ పై శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు 9.95వరకు యోగాంధ్ర మొబైల్ యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఆయుష్ యోగ ప్రోటోకాల్ ప్రకారం ఉదయం ఏడు గంటల నుండి 8 గంటలలోపు నిర్వహించే యోగ కార్యక్రమాలకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు యోగ విశిష్టతను వివరించే యోగా గురువులచే పలు రకాల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు వారి ఆరోగ్య సంరక్షణకు వారి కుటుంబంతో సహా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, భాగస్వామ్యంఅయ్యేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు.




**కడపలో వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో 7వేల మందితో...**


జిల్లా కేంద్రం కడప నగరానికి సంబంధించి.. ప్రధాన వేదికగా వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో 7వేల మందితో భారీగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా నగరంలోని మున్సిపల్ మైదానం, రాజీవ్ పార్కు, ఏడు రోడ్ల కూడలి మరికొన్ని ప్రధాన రహదారుల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కాలేజీ గ్రౌండ్లో, పులివెందులలో హాకీ స్టేడియంలో బద్వేలు లో డిగ్రీ కళాశాలలో ఐదువేల మందితో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, ప్రధాన పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో యోగా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించే గ్రామ పంచాయితీ, పాఠశాలలు, కాలేజీలు, వార్డులు, కమ్యూనిటీ సెంటర్లు, సచివాలయాలలో యోగా కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని యోగ కార్యక్రమాల వెన్యూల వద్ద త్రాగునీరు, టాయిలెట్స్ తదితర కనీస మౌలిక వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు నిర్వహించామని తెలిపారు ఇందులో 6 మంది రాష్ట్రస్థాయిలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి చేతులమీదుగా జిల్లా తరపున అల్లా అవార్డులు అందుకుంటున్నారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. యోగాను నిత్యకృతంగా ఆచరించడం వల్ల క్రమశిక్షణ అలవాటవుతుందని, చెడు వ్యసనాలు దూరమవుతాయని తెలిపారు. అలాగే పనితనంలో చదువులో చాకచక్యంగా సమర్థవంతంగా ఎనర్జీగా ఉండడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా మీడియా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**జిల్లాలో నెల రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు...**

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ...జిల్లాలో నెల రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిగే అన్ని యోగా కార్యక్రమాలకు ప్రజలను మొబిలైజ్ చేయాలని మండల్ స్పెషల్ అధికారులకు, జిల్లా అధికారులకు సూచించారు అలాగే యోగ నిర్వహించే అన్ని వెన్యూల వద్ద డ్రింకింగ్, మెడికల్ క్యాంపులు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, డిఐపిఆర్ఓ పద్మజ, ఆయుష్ యోగ మెడికల్ ఆఫీసర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మేయర్

**మేయర్ అవినీతిని ప్రశ్నిస్తారనే భయంతోనే తన చాంబర్లో సర్వసభ సమావేశం**



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కాకుండా తన చాంబర్లో సర్వసభ్య సమావేశం ఏర్పాటుకు ఆదేశించడం వెనుక మేయర్ సురేష్ బాబు చేసిన అవినీతి ప్రశ్నిస్తారనే భయంతోనే ఈ ఎత్తుగడలు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కంట ఆనంద్‌బాబు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేయర్ నిర్ణయం అప్రజాస్వామిక, దురహంకారానికి పరాకాష్ట, దీన్ని తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఖండి స్తున్నదన్నారు. గౌరవ ప్రదమైన సభను, సమావేశాన్ని పక్కదోవ పట్టిస్తూ గుంట నక్కల చేష్టలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న మేయర్ కు ప్రజలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

## వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణదారుల నుండి పరిరక్షించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణదారుల నుండి పరిరక్షించాలని మైనారిటీ నాయకులు షరీఫ్ మరియు బాబాఫక్రుద్దీన్ కోరారు. శుక్రవారం వారు ఈ విషయమై ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొద్దుటూరు వ్యాప్తంగా కోట్ల విలువైన వక్ఫ్ భూములు ఆక్రమణలు జరిగాయని ఫిర్యాదులు ఇస్తే అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం పూర్వం రాజులు, నవాబులు,మరియు ధనవంతులు తమకున్న సంపదలో కొంత భాగం దానం రూపంలో ఇవ్వడం జరిగిందని, ఈ భూములను 1956లో సర్వే చేసి 1964 లో గజిట్ లో నమోదు చేసి ఈ భూమి మరియు ఆస్తులను పరింక్షణ చేయడానికి వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో పాటు ఈ వక్ఫ్ భూములు ఆక్రమణలు జరగకుండా పరిరక్షణ చేయడానికి ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయని వివరించారు. వక్ఫ్ భూములలో క్రయ, విక్రయాలు, ఆక్రమణలు చేయడం నేరమని ఎవరైన ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వక్ఫ్ చట్టం, భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు మరియు కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా ఆక్రమణలు జరుగుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో మైనారిటీ నాయకులు కరిముల్లా, ముబారక్, మఖూసైన్ లు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాఘవేంద్ర స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు ఎస్టి మోర్చా రాగాల రమణయ్య కోరారు. శుక్రవారం ఆయన ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ ను కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస నగర్ రాఘవేంద్ర స్కూల్ వద్ద పిల్లలు స్కూల్ పోయేటప్పుడు టూ వీలర్స్ ఎక్కువ తిరుగుతుంటాయని, కావున అక్కడ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా శ్రీనివాస్ నగర్, సంజీవ్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని కోరారు. కాగా కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చలపతిరావు, టిడిపి నాయకులు సుర సుర శంకర్ పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**శ్రీనివాసులు తండ్రి చిత్రపటానికి నివాళులర్పించిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు తండ్రి ఇటీవల పరమోపదించారు, తండ్రి మరణంతో శోకసముద్రంలో మునిగిపోయిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శ్రీనివాసరావు తండ్రి చిత్రపటనికి పుష్పాలతో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరంపల్లా శ్రీనివాసరావును తన నివాసంలో కలిసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి ఇంటికి రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని స్వశక్తి యానర్జీ బ్రాంచి మేనేజర్ భానుమతి తెలిపారు. స్థానిక కొర్రపాడు రోడ్డు లోని కొత్త వివేకానంద క్లాత్ మార్కెట్ నందు స్వశక్తి యానర్జీ వారు సబ్ బ్రాంచిని శుక్రవారం ఏపీ ఏస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, దండ పాణి కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సోలార్ ఎనర్జీ వాడి భావితరాలకు ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ సదుపాయం పొందాలనే పేదవారికి బ్యాంకు లోన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి కస్టమర్ కి అవసరమైన పేపర్ వర్క్ తమ కంపిని పూర్తి చేస్తుందని, కస్టమర్ కు ఇంటి పైన సోలార్ ఇన్‌స్టాల్ చేసేవరకు కూడా దగ్గర ఉండి సర్వీసింగ్ చేస్తామని తెలియజేశారు.

## వివిధ చట్టాలపై విధ్యార్ధులకు అవగాహన


**శక్తి యాప్, ఫోక్సో, గుడ్ టచ్, బాడ్ టచ్‌ల గురించి విశ్లేషణ**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో వివిధ చట్టాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం వేంపల్లె సిఐ టి.నరసింహులు శక్తి యాప్, ఎలోప్మేంట్ ఆఫ్ మైనర్ గర్ల్స్, పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్, మైనర్ డ్రైవింగ్ లపై విశ్లేషణ చేశారు. మహిళల బధ్రత కోసం శక్తి యాప్ రూపొందించారని, ప్రతి మహిళ, యువత తన మొబ్కెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకొని, తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలిసు బృందం చెరుకుని రక్షణగా నిలుస్తారన్నారు. అలాగే పోక్సో చట్ట ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18 ఏళ్ల లోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగ పడుతుందన్నారు. ఆడ పిల్లల్లో ఆత్మస్తైర్యం కల్పించేందుకు గుడ్ టచ్, బాడ్ టచ్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, చదువులో మెరుగ్గా రాణించే విధంగా మోటివేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, విద్యార్థులు, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**నియోజకవర్గం పరిశీలికుడు బందరు మనోహర్ నాయుడు**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కమలాపురం ఎన్నికల నియోజకవర్గం పరిశీలికుడు బందరు మనోహర్ నాయుడు అన్నారు. గురు వారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని – 6, మండలాలు కమలాపురం నగర పంచాయతీ తో కలిపి మొత్తం 9 మంది పరిశీలకుల తో పాటు ఆరు మండలాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం ప్రతి మండలానికి ఒక పరిశీలకుని, నియమించారని, వీరు ఆ మండలములోని అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలుంటే ప్రతి కార్యకర్త తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అందరికీ అండగా ఉంటామని అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికులు వలిగట్ల వెంకట రమణ. బట్ట బుగ్గయ్య చౌదరి, కమలాపురం నగర పంచాయతీ ఎన్నికల పరిశీలికులు,తుమ్మలూరు మల్లికార్జున, పరిశీలికులు యస్ పట్టాభి రెడ్డి, పాపయ్య గారి వెంకట రమణ, సింగం రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, పాలకొండు సుధారాణి, తుగట్ల మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా వేలాది కుటుంబాలలో ఆనందం నింపిన నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు..!

**కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్న తెలుగుదేశం నాయకులు**
**ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** నందమూరి తారక రామారావు ట్రస్ట్ ద్వారా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఎందరికో అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను పంచుతున్న నారాభువనమ్మకు హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో భువనేశ్వరి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకును ఏర్పాటు చేసి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులతో, వాణిజ్య ప్రముఖులతో, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలతో కలిసి బద్వేలు పట్టణంలో కేక్ కట్‌చేసి పుట్టిన రోజు వేడుక చేసుకున్నారు. అన్న నందమూరి తారక రామారావు గారాల పట్టి, నారా చంద్రబాబు నాయుడు గారి ధర్మపత్నిగానే కాకుండా సమాజం కోసం నారా భువనేశ్వరి చేస్తున్న సేవలను పలువురు అభినందించారు అనంతరం కార్యకర్తలు అభిమానులు స్వీట్స్ పంపిణీ చేశారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం దూలం వారి పల్లె గ్రామం దగ్గరలోని శ్రీరాముల కుంట సమీపంలోని చముడూరి నాగేశ్వరరావు యొక్క పొలం పక్కన గుర్తుతెలియని మగ శవం కనిపించింది.. సుమారు పది రోజుల కిందట మృతి చెందినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న కలసపాడు ఎస్ఐ తిమోతి ఇది హత్య? ఆత్మహత్య అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఎవరైనా గుర్తు పడితే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్సై తిమోతి తెలిపారు.

# అసత్య ప్రచారం తగదు

### స్వలాభం కోసం మఠం కీర్తిని దిగజార్చవద్దని హితవు

### పినతల్లి మారుతి మహాలక్ష్మి అసత్యాన్ని ఖండించిన పూర్వపు మఠాధిపతుల మొదటి కుమారులు వెంకటాద్రి స్వామి




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** అసత్య ప్రచారంతో రోజురోజుకు వంశ ప్రతిష్టను మఠం కీర్తి ప్రతిష్టలను మీ సొంత లాభాల కోసం దిగజార్చవద్దని దివంగత మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి మొదటి కుమారుడు వెంకటాద్రి స్వామి తన పినతల్లి మారుతి మహాలక్ష్మి చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాన్నగారు దివంగత మఠాధిపతి శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి వారు తొలి భార్య సంతానం అయిన మేం అర్హులే కాదు అసమర్థులు అని చెప్పినట్లు గోవింద స్వామి మాత్రమే అర్హుడు అని చెప్పినట్లు తమ తదుపరి వారసుడిగా ద్వితీయ భార్య మారుతమ్మ ప్రథమ కుమారుడిని వీలునామా, నామినేషన్ ద్వారా నిర్ణయించినట్లు ప్రచారం చేయడం తగదు. నేను ఈ విషయాన్ని పూర్తిగా ఖండిస్తున్నానని ప్రథమ కుమారుడు మఠాధిపతి అయ్యే సంప్రదాయం అనుసరించి 1969లో మఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మా నాన్నగారు ఇపుడు ఆ సంప్రదాయం కాదు అని వీలునామా నామినేషన్ పంపినట్లు నేను భావించడం లేదని మఠాధిపతి నియామకం అంశంలో వివాదం తలెత్తినప్పుడు మఠం సంప్రదాయం ప్రకారమే 2021 లో పెద్దలు పరిష్కారం చూపారు.పూర్తి అంగీకారం లేకపోయినా అంగీకరించాను కానీ ఆ పరిష్కారం చెల్లుతుందో లేదో అని మాత్రమే కోర్టు ఆశ్రయించాను అని చెప్పి పిటీషన్ మరో రకంగా వేశారు మా పినతల్లి మారుతమ్మ నిజంగా నా సోదరుడు గోవింద స్వామిని మఠాధిపతి చేసే ఉద్దేశం మా నాన్న గారికి ఉండి ఉంటే చట్టం ప్రకారం తాను బతికి ఉన్నప్పుడే ధార్మిక పరిషత్‌కి నామినేషన్ పంపి ఆమోదించుకునేవారు ఉత్తరాధికారిగా ప్రకటించేవారు. కానీ అలా చేయలేదు అంటే ఆ ఉద్దేశం లేదు అని అర్థం.కనీసం నామినేషన్ కానీ వీలునామా కానీ పంపినట్లు మఠం అధికారిక డిస్పాచ్ రిజిస్టర్ లో ఆధారాలు లేవు.మూడు సంవత్సరాల వయసులో ఏ విజ్ఞానం అర్హత ఉంది అని మా నాన్నగారు నామినేషన్ చేస్తారు? మా వాదనలకు అనుకూలంగా హైకోర్టు సింగిల్ బెంచ్, డివిజన్ తీర్పు వచ్చింది. ఆ ప్రకారం మఠాధిపతి నామినేషన్ చేశారు అనేది అబద్ధం చట్టం ప్రకారం చెల్లుబాటు కాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుగా ప్రచారం చేయడం కూడా కోర్టు ధిక్కారం కిందకు వస్తుంది అని గ్రహించాలి అని ఆయన తెలిపారు దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం ప్రకారం మఠాధిపతి నియామకం పై ధార్మిక పరిషత్ నిర్ణయం తీసుకోవాలి. త్వరలో ఆ నిర్ణయం వస్తుంది. మా మఠం సంప్రదాయం ఆచార వ్యవహారాల ప్రకారం తదుపరి మఠాధిపతి నేనే అవుతారని పూర్తి ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని.మా పినతల్లి మారుతి మహాలక్ష్మి చేసిన ప్రకటనను పూర్తిగా ఖండిస్తున్నాను.మాపై నిరంతరం దుష్ప్రచారం చేస్తున్న పాలెపు శ్రీనివాస్ మాటలు నమ్మవద్దు అని భక్తులను స్థానికులను వివిధ సంఘాల సోదర సోదరీమణులను కూడా కోరుకుంటున్నాను ఆయన తెలియచేశారు.

## అదుపుతప్పి లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు

### తృటిలో తప్పిన ప్రమాదం



**తొండూరు మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మల్లెల ఘాటు వద్ద ఆర్టీసీ బస్సు తృటిలో ప్రమాదం తప్పింది. వివరాలకు వెళితే ప్రొద్దుటూరు డిపో చెందిన ఆర్టీసీ బస్సు సింహాద్రిపురం టు ప్రొద్దుటూరు వెళుతుండగా అదుపుతప్పి మల్లెల ఘాటు వద్ద లోయలోకి దూసుకు వెళ్లడం జరిగింది. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు మాత్రమే అయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను డ్రైవర్ను కండక్టర్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## 23న శ్రీ చెన్న కేశవస్వామి భూముల కౌలు వేలం పాట

**చాపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చీపాడు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములు కౌలు కొరకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి యన్. శ్రీ ఫణి సుజాయశీల పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆలయ భూములను 2025 నుంచి 2028 వరకు మూడు సంవత్సరాల పాటు హక్కు పొందడానికి వీలు కల్పిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల షరతులకు లోబడి వేలం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొరాయపల్లి,చీపాడు, టి. ఓ. పల్లి గ్రామ పొలాలాల్లో గల 30ఎకరముల భూమికి సంబంధించి వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొను వారు దేవస్థానమునకు పాత బకాయిలు ఉండకూడదని, వేలంపాటలో పాల్గొను ప్రతిపాటదారుడు వెయ్యి రూపాయలు ధరావత్తు చెల్లించవలెనని కోరారు. ఎక్కువ వేలం పాడిన పాటదారుడు పాట ముగిసిన వెంటనే ఒక సంవత్సరం మునుగుత్త చెల్లించి తగరశీదు పొందవలెనని తెలిపారు.

## ఫార్మా వ్యవస్థ ప్రక్షాళన చేయాలి

### ఏపీ ఫార్మా సంక్షేమ సంఘం ఫౌండర్ సురేష్ బాబు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఫార్మసీ సంక్షేమ సంఘం ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ అంశాల పైన చర్చించడం జరిగింది. ఏపీ ఫార్మా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లుక్కా నరేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి డెబై ఐదు సంవత్సరాలు గడిచిన ఫార్మా వ్యవస్థలో ఎటువంటి మార్పులు రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఫార్మసీ యాక్ట్ సెక్షన్ నలభై రెండు పంతొమ్మిది వందల నలభై ఐదు అమలు జరపాలని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎలక్షన్ జరిపి రిజిస్ట్రేషన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జనరిక్ మెడికల్ షాప్స్ ఎనిమిది లక్షలకు నాలుగు లక్షల సబ్సిడీ పైన మంజూరు చేసినందుకు మంత్రులు నారా లోకేష్ కు, సత్యకుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం స్టేట్ ఫౌండర్ చైర్మన్ మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ ఏపీ కాంట్రాక్టు ఫార్మసీస్ట్ ల ను రెగ్యులరైజ్ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, ఫార్మ్ డి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రెండువేల ఎనిమిది నుండి పోరాడుతుంటే నిమ్మకు నీరెత్తేన్నట్లు ఏ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడం లేదు, క్లినికల్ ఫార్మసిస్ట్ లు గా గుర్తించిన ప్రభుత్వాలు ఫార్మ్ డి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని బి.జే.పి.టి.డి.పి ప్రభుత్వాలను కోరుకొంటున్నామన్నారు. న్యాయం చేయని యెడల విజయవాడ లో నిరాహారదీక్ష చేస్తామని,, రాస్తా రోకోలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ అధ్యక్షులు ఉమా మహేశ్వరావు,బాలకృష్ణ, రాధాకృష్ణ, సుబ్బారెడ్డి, సుబ్బారావు, అబ్దుల్ గఫార్, చలపతి, జగదీశ్ పాల్గొన్నారు.

## ప్రజలతో రెవెన్యూ వ్యవస్థ నిత్యం మమేకం

### డిఆర్ఓ ఎం.విశ్వేశ్వర నాయుడు

**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** ప్రజలందరికి మెరుగైన సేవలందించి రెవెన్యూ శాఖ ప్రతిష్టను పెంపొందింపజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు రెవెన్యూ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కడప ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కలిగిన ఏకైక శాఖ రెవెన్యూశాఖ అని తెలిపారు. ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసి రెవెన్యూశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రెవెన్యూశాఖలో వస్తున్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా అందించాలని సూచించారు.ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు కూడా మానవ జీవితంలో సేవలందించే శాఖ రెవెన్యూశాఖ అని చెప్పారు .ఈ శాఖలో పనిచేయడం గర్వంగా వుందన్నారు. పలు రకాల సర్టిఫికెట్లను జారీ చేయడంలో రెవెన్యూశాఖ కీలకపాత్ర పోషిస్తుందని, అన్ని ఉత్తర్వులు ఈ-ఆఫీసు ద్వారా నిర్వహిస్తున్నామని, ఈ వ్యవస్థను మండలస్థాయి వరకు తీసుకెళ్లేలా కృషి చేయాలన్నారు. అనంతరం రెవెన్యూశాఖలో విశిష్ట సేవలందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రం,మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

## చిన్నకుడాలలో పలకల కోలన్న గజ్జ పూజ




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని చిన్నకుడాల గ్రామంలో శనివారం రాత్రి 8:00 గంటలకు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పలకల కోలన్న గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటల నుండి ఈ కార్యక్రమంలో మంచి మంచి జానపద గీతాలతో మంచి సినిమా పాటలతో పిల్లలు పెద్దలు ఎంతో ఉత్సాహంగా పలకల కోలన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 6:00 గంటలకు మంగళ హారతితో ఈ కోలాట కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి చూసేందుకు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని కార్యమ్రం మేనేజర్లు కె.అంకయ్య, అంజనప్రసాద్, అంకయ్య, సి.లింగమయ్య,(గురువు) కే.నాగరాజు ,(గురువు) తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి నిరోధానికి సమష్టి కృషి

### ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** గంజాయి రవాణా ను నిరోధించడంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకమని కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావీద్ పేర్కొన్నారు. శుక్రవారం కడప ఆర్టీసీ ఆర్.ఎం కార్యాలయంలో 'ఈగల్'(ఎలైట్ యాంటి-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్ మెంట్) ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ జావీద్ మాట్లాడుతూ.. గంజాయి రవాణా గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు అందచేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. ఆర్టీసీ డి.ఎం దిల్లేశ్వర రావు మాట్లాడుతూ సమాజంలో గంజాయి మహమ్మారిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందని, ఆర్టీసీ సిబ్బందిగా డ్రైవర్ల పాత్ర ముఖ్యమైనదన్నారు. గంజాయి రహిత సమాజంగా మార్చేందుకు మన వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో 'ఈగల్' ఏ.ఎస్.ఐ మల్లయ్య, ఆర్టీసీ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో యోగాపై అవగాహన ర్యాలీ, మానవహారం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల ఎంపీడీవో భాస్కర్ రావు, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ లు వెంకటయ్య, కొండిశెట్టి ల ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు భారీగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీ,మానవహారం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మానవ మనుగడకు యోగా ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగ తప్పనిసరిగా చేయాలన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం యోగ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి భక్తులు కానుకల ద్వారా సమర్పించిన హుండీలను మఠం ప్రాంగణంలో లెక్కించగా 31,45,884 రూపాయలు ఆదాయం వచ్చినట్లు, అలాగే 13 గ్రాములు బంగారం, 280 గ్రాములు వెండి వచ్చినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదవ తరం మనవాళ్లు వీరంభట్లయ్య ,దత్తాత్రేయ, సమక్షంలో నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, సేవాసంస్థలు, బ్యాంకు సిబ్బంది, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా భ్యాసంపై అవగాహన



**పులివెందుల మేజర్ న్యూస్** యోగా అభ్యాసం పై అవగాహన కల్పించే విధంగా యోగ గురుజి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాముడు ఆర్డీవో ఓ చిన్నయ్య ఆధ్వర్యంలో యోగ ఆసనాలు వాటి ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో యోగాభ్యాసం పై అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం తేదీ, మే 21 నుంచి నుండి జూన్ 21 వరకు జరుపుచున్నారు. అందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు ముద్దనూరు రోడ్డులోని వై.ఎస్.ఆర్.క్రీడా ప్రాంగణంలోని హాకీ మైదానం నందు యోగా గురువు వెంకట రామిరెడ్డి చేత పురపాలక సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది చేత యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాల ఫీజుల దోపిడీని అరికట్టండి

### ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్



పులివెందుల మేజర్ న్యూస్ కడప జిల్లా పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఫీజులు దోపిడీని అరికట్టాలి కడప జిల్లా డీఈవో కి పులివెందుల నియోజవర్గం ప్రైవేట్ స్కూళ్ల పైన కార్పొరేటర్స్ కుల పైన డివోకి దీనిపైన చర్యలు తీసుకోమని ఏఐఎస్ఎ రాష్ట్ర కమిటీ సభ్యులు దినేష్ కుమార్ నరేష్ కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన మాట్లా డుతూ కడప జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు యూనిఫాము, బుక్స్, అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారన్నారు. కనీసం ఎంఈఓ మాటను సైతం లెక్క చేయని స్థితిలో కొన్ని యాజమాన్య పాఠశాలలు ఉన్నా యి. వేలకు వేల రూపాయలు పేద ప్రజల నుండి ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నా రన్నారు. జిల్లా విద్యా ఉన్నతాధికారులు స్పందించి పేదబడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతున్నామనీ అన్నా రు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియపరిచారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం

### తహశీల్దార్ వెంకటేశ్వర్లు

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** కాలనుగుణంగా రెవిన్యూలో అనేక మార్పులు జరిగాయని ప్రజలకు రైతులకు మంచి సేవలు అందుతున్నాయని తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన రాజుపాళెంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో కంటే ప్రజలు రైతులకు రెవెన్యూ సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయన్నారు వేగవంతంగా రెవెన్యూ శాఖ సేవలు పొందడం జరుగుతుందన్నారు రైతుల భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందని దీనివల్ల సర్వేనెంబర్ వారీగా ఎంత విస్తీర్ణం ఉండే విషయాలను సులభంగా తెలుసుకో గలుగుతున్నారన్నారు ప్రజలకు కావలసిన పత్రాలు విద్యార్థులకు అవసరమయ్యే కుల ధ్రువీకరణ ఆదాయపత్రాలుత్వరగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు రెవెన్యూ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు డిప్యూటీ తహశీల్దార్ జె. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల పరిధిలోనే గ్రామ సచివాలయం ద్వారా ప్రజలు రైతులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు రాబోయే రోజుల్లో రెవిన్యూ సేవలు మరింత సులభతరంగా అందుతాయి




అన్నారు భూముల కొలతల దగ్గర నుండి అన్ని పత్రాలు మంజూరు చేయడంలో ఆధునికంగా రెవిన్యూలో ముందున్నామన్నారు అనంతరం తాహశీల్దార్ కార్యాలయం అధికారులు ప్రజలు రైతులకు రెవెన్యూ ద్వారా మంచి సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సర్వేలు సిబ్బం ది ప్రజలు రైతులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### అవోపా ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతాం

### అధ్యక్షులు బైరిశెట్టి సునీల్, పచ్చిపులుసు ప్రవీణ

వేంపల్లె మేజర్ న్యూస్: అవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. కడప నగరానికి చెందిన ప్రముఖ సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ సామసుధ చే స్త్రీలకు సంబంధించిన గైనిక్ సమస్యలకు ఉచిత వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేశారు. దాదాపు 53 మంది మహిళలు ఈ వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా అవోపా విభాగాల అధ్యక్షులు బైరిశెట్టి సునీల్, పచ్చిపులుసు ప్రవీణ లు మాట్లాడుతూ అవోపా ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాల్లో పాల్గొని ఒకరికి ఒకరు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల ఆర్ఐ అర్జున్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న అర్జున్ మైదుకూరుకు బదిలీ అయినాడు. ఈ సందర్భంగా శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయంలో ఘన సన్మానంతో ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు .ఈ సందర్భంగా తాహసి ల్దారు శోభన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వ సాధారణం అన్నారు. అయితే ఇక్కడ ఆర్ఐ అర్జున్ అందరి మన్ననలు పొంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలో నిమగ్నమైన అన్నారు. ఆయన మైదుకూరుకు బదిలీ కావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం బదిలీ అయిన ఆర్ఐ అర్జున్ మాట్లాడుతూ మండల రెవెన్యూ సిబ్బంది, ప్రజలు తనకు ఎంతో సహకారం అందించారని తెలియజేశారు. అందరికీ తెలిసిన వ్యక్తిగా ఉండటం నా అదృష్టమని నాకు సహకరించిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్య



వాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అరవింద కిషోర్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓలకు ఘనంగా సన్మానం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్లలోని ఎంఆర్సి నందు నూతన ఎంఈఓ1, ఎంఈఓ2లకు శుక్రవారం సన్మానించారు. ఏపీటీఎఫ్ 257 పోరు మామిళ్ల మండల కార్యవర్గము పోరుమామిళ్ల ఎం ఆర్సి నందు ఎంఈఓలు వెంకటయ్య, కొండి శెట్టిను ఉపాధ్యాయుల సమక్షంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఏ సత్తార్ మాట్లాడుతూ ఇంత వరకు మండలంలో ఉపాధ్యాయులకు ఎటు



వంటి సమస్యలు లేకుండా, మండల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. నూతన ఎంఈఓ మండల విద్యా శాఖను ఎటువంటి సమస్యలు లేకుండా అందరం కలిసి మెలసి విద్యాభి వృద్ధికి కృషి చేద్దాం అని తెలిపారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

### ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు

### ఎర్రగుంట్లలో ఘనంగా రెవెన్యూ డే దినోత్సవం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలో రెవెన్యూ పరంగా వస్తున్న ప్రతి అర్జీలను స్వీకరించి వాటిని సకాలంలో పరిష్కరింప చేయాలని ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు తన సిబ్బందికి సూచించారు. శుక్రవారం రెవెన్యూ డే దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బంది ప్రజలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుంచి రెవెన్యూ పరంగా రికార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. బ్రిటిష్ కాలంలో ఎఫ్ఎంయు రికార్డు ఆధారంగా భూ ఆధారాలు నమోదు కాబడి ఉంటాయన్నారు. భూమి వివరాలు వాటి సంపూర్ణ రికార్డు వివరాలు అన్నిటిని కార్యాలయంలో ఆన్లైన్ సిస్టం ద్వారా భద్రపరిచి ఉంటాయని తెలియజేశారు. అలాగే మండల రెవెన్యూ సిబ్బంది కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వస్తున్న సమస్యలపై అర్జీలను స్వీకరించాలన్నారు. వాటిని సకాలంలో పరిష్కరించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ పరమైన సంక్షేమ పథకాలు రెవెన్యూ సేవలను ప్రజలకు సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందికి ఉందన్నారు. ప్రతి రెవెన్యూ సిబ్బంది తన పరిధిలో ఉన్న రెవెన్యూ అధికారులను ప్రతి రోజు పర్యవేక్షించి రైతులకు రెవెన్యూ పరమైన సందేహాలను తీర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అరవింద్ కిషోర్ ,ఆర్ఐ లు ప్రమీల, అర్జున్ లతో పాటు వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఈనెల కేరళ రాష్ట్రం లోని కోజికోడ్ జిల్లాలో 27 నుండి 30 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి, వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 1970 డిసెంబర్ 30న స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా అధ్యయనం పోరాటం నినాదంతో ఏర్పాటై 55సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం 55 సంవత్స రాలుగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తూ ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందన్నారు. ఎక్కడైతే విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటున్నారో ఆ సమస్యల పరిస్కారం కోసం పోరా టాలు నిర్వహించి విద్యార్థుల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవ లంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థులను పోరాటాలకు సిద్ధం చేస్తూ అనేక విజయాలను సొంతం చేసుకుందన్నారు. విద్యా పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగ సమస్యల పరిస్కారం కోసం ఎన్నో నిర్బంధాలని, అక్రమ కేసులను సైత్తం ఎదుర్కొంటూ పోరాటాన్ని ముందుకు కొనసాగిస్తుందని వారు అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కనివ్వమని భగత్‌సింగ్ స్పూర్తితో రాబోవు రోజుల్లో విద్యారంగ సమస్య పరిస్కారం కోసం పోరాటాలకు విద్యార్థులు సిద్ధం అయ్యేందుకు విద్యార్థి సమస్యలు అలుపెరుగని పోరాటం చేసేందుకు ఈ యొక్క అఖిలభారత మహాసభలు నిర్వహిస్తున్నామని అందరూ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, నగర కంటే కమిట మెంబెర్ నిత్య, రఘు,రోహన్ పాల్గొన్నారు.

# తపస్య జూనియర్ కాలేజీ విద్యార్థి బెంగళూర్ హాకీ సెంటర్‌కు ఎంపిక

**పులివెందుల అర్బన్** పులివెందుల పట్టణంలోనీ తపస్య జూనియర్ కాలేజిలోఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం. గంగాచైతన్య బెంగళూరులోని సాయిహాకీ సెంటర్‌కుఎంపిక అయ్యా డని తపస్య కాలేజ్ కరస్పాండెంట్ ఏ. చంద్రప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగాబెంగళూరులోని సాయి హాకీ సెంటర్ కు తమ కాలేజీకి చెందిన విద్యార్థి ఎంపిక కావడం పట్ల తపస్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవిశంకర్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తపస్య కాలేజీ కరస్పాండెంట్ ఏ చంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గంగా చైతన్య హాకీలో ముందు ముందు మంచి ప్రతిభ కనబరిచలని ఆకాంక్షించారు. తపస్య జూనియర్ కాలేజీ చదువుతోపాటు క్రీడారంగంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నందుకు గర్వంగా ఉందని తెలియజేశారు. గంగా చైతన్య ఎంపిక కావడం పట్ల తపస్య కాలేజీ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.





# చట్టాలపై అవగాహన కార్యక్రమం

### సర్కిల్ ఇక్టర్ శ్రీనివాసులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు సందర్శించారు. అనంతరం సైబర్ క్రైమ్, ఈ వ్ టీచింగ్, బాల్య వివాహాలు,డయల్ 100,112,1098, మరియు ఫోక్సో చట్టం తదితర అంశాలపై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో యోగాంధ్ర



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో 20వరోజు యోగాంధ్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యోగా గురువు, తెలుగు అధ్యాపకులు చంద్రమౌళి, అమృతరాజు యోగాసన ములు గురించి అవగాహన కల్పించడమైనది. యోగాంధ్రలో భాగంగా ఆసనాలు విద్యార్థుల తో వేయించారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, ఎన్ఎస్-ఎస్ ఆఫీసర్ రాజారావు, శ్రీరాములు రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, సుజాత, పద్మావతి, రోజమ్మ, సుధాకర్ రాజా అధ్యాపకులు, హరికృష్ణ, విద్యావతి, అధ్యాపకులతో పాటు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దళితుల సమస్యలు కనిపించడం లేదా?

### దీక్షలకు మద్దతుగా కళ్ళకు గంతలతో వినూత్న నిరసన




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** 15 ఏళ్లుగా సాగు చేసుకున్న భూమి బడా బాబు లు ఆక్రమిస్తే ఐదేళ్ల నుంచి అధికారుల కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరి గిన! ఐదు రోజుల నుంచి ఆర్టీవో కార్యాల యం నందు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న పాలకులకు, అధికారులకు కనిపించలేదాయే నని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మడగలం ప్రసాద్, వెంకటేష్ అన్నారు. శుక్రవారం దీక్షలకు సంఘీభావంగా ఏడురోడ్ల కోడలి నందు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియ జేశారు. పాత కడప దళిత రైతుల భూమి సమస్యను పరిష్కరించేంతవరకు ఈ పోరా టం కొనసాగుతుందని, రానున్న రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తా మని కలిసి వచ్చే పార్టీలను ప్రజా సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలను చేపడ తామని హెచ్చరించారు. దళితుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పాత కడప దళిత రైతులు పాల్గొన్నారు.


# గురుకులాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తు ఆహ్వానం

### గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ

కమలాపురం మేజర్ న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సర మునకు 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకో వచ్చని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బి. ఆర్. అంబే ద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మిగిలి వున్నా ఖాళీలు 6వ తరగతి నుండి 9వ తర గతి వరకు (ఇంగ్లీష్ మీడియం) ప్రవేము నకు బాలురు మరియు బాలికల నుండి దరఖా స్తులు ఆహ్వానించబడుతున్నాయనారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని. అర్హు లైన అభ్యర్థులు, దరఖాస్తులు తేదీ ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పిం చాలి. ఇతర సమాచారం కొరకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాం కమలా పురం నందుగాని జిల్లా-సమన్వయ అధికారి ని గాని, ఏదైనా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల ప్రధానాచార్యులను సంప్రదించగలరు. ప్రవేశ పరీక్ష తేదీ ఈనె 25వ తేదీ జరుగుతుం దనారు. ప్రవేశ పరీక్ష సమయం ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ప్రవేశ పరీక్ష బాలికలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం చిన్నచౌక్ మరియు బాలూరులకు డాక్టర్బి.ఆర్. అంబేద్కర్ గురు కులం రామా పురం నందు ప్రవేశపరీక్ష జరు గు తుందని ఒక ప్రకటనలో తెలియజేసారు.

# డీకేటి చుక్కల భూమి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలి

## ఏపీ రైతు సంఘం డిమాండ్




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకాన్ని డీకేటీ పట్టాదారు, చుక్కల భూములు ఉన్నవారికి, కౌలు రైతులకు వర్తింప జేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ఎర్రగుంట్ల మండలం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేస్తా మని అయితే పథకం వల్ల సన్న చిన్నకారు రైతులైన డీకేటీ పట్టా దారులకు, చుక్కల భూములు ఉన్నవారికి, పథకం వర్తించ దని చెప్పడం అత్యంత బాధాకరమన్నారు. వాస్తవంగా డీకేటీ పట్టా దారు రైతులు, బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లోనే డీకేటి భూము లు ఉంటాయి వారికే ఈ పథకం వర్తించదంటే ఈ ప్రభు త్వం సన్న, చిన్న కారు రైతుల పట్ల చూపుతున్న ప్రేమ ఏమాత్రం ఉందో అర్థం అవుతుంది అన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని డీకేటి పట్టాదారులకు, చుక్కల భూములు ఉన్నవారికి, కౌలు రైతులకు వర్తింపజేయాలని 23వ తారీకు అనగా సోమవారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా కు డీకేటి పట్టాదారులు కౌలు రైతులు, చుక్కల భూములు ఉన్నవారు హాజరై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం ద్వారా పథకాన్ని సాధించు కుందామన్నారు కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఏ చిన్నపరెడ్డి, రైతులు దాసరి రాజశేఖర్ రెడ్డి, దేనేపల్లి చంద్రమోహన్‌రెడ్డి, ఎస్ సాంబ శివారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివా రం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ హర్ష వర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది సమావేశంలో మాట్లాడారు. శనివారం ఉద యం 6:30 నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమం జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.


# యోగా వల్ల కలిగే అవగాహన ర్యాలీ

## నేడు జరిగే ఇంటర్నేషనల్ యోగాంధ్ర విజయవంతం చేయండి




**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జడ్పీ బాలుర హైస్కూల్ నుంచి విద్యార్థులు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని ఎంపీపీ వీరనారాయణరెడ్డి ప్రారంభిం చారు. ఎంపీడీవో వీరకిషోర్, ఎ.ఓ మల్లి కార్జున, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డా.పల్లా. మహేష్ యోగమాస్టర్ ట్రైనర్ పత్తి. సురేష్ నువ్వు మాట్లాడుతూ యోగ చేయడం వల్ల కలిగే లాభాలను నుంచి కలిగించారు. నేడు 21న జరిగే ఇంటర్నేషనల్ యోగ దేని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయితీ సెక్రటరీలు మరియు జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర, బాలికల) విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమాల్లో భాగంగా ముందుగా రిటైర్డ్ తాసిల్దారును దుశాల్వా పూల మాలతో సత్కరించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్ 532 తేదీ 4 6 2025 మేరకు రెవిన్యూ శాఖలో రెవెన్యూ దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సదరు జీవో మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవిన్యూ దినోత్సవం జరుపుకొనుటకు అవకాశం ఏర్పడింది. ఈ రెవెన్యూ దినోత్సవ జరుపుకొనుటకు మూలం, అప్పటి బ్రిటిష్ ప్రభు త్వం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో 1786 జూన్ 20వ తేదీన రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. సదర్ బోర్డు ఏర్పడి ఇప్ప టికీ 239 సంవత్సరాలు అయిన సందర్భంగా సదరు తేదీకి గుర్తుగా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరుపు కోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందుకు గుర్తుగా ఈజూన్20వ తేదీన రెవెన్యూ దినోత్సవం జరుపుకొను చున్నా ము. ఈ రెవెన్యూ శాఖలో మొత్తంగా 64 రకాల సేవలను ప్రజలకు అందచేయడం జరుగుతుంది. ఈ సేవలతో రెవెన్యూ శాఖ ఎప్పటి కప్పుడు ప్రజలతో, రైతులతో నిరంతరం మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రత్యక్షంగాను పరోక్షంగా సేవలు అందిస్తున్నది, రెవెన్యూ శాఖ ప్రతిశాఖతో సమన్వయం చేసుకుంటూ తలలో నాలుక లాగా రెవెన్యూ శాఖ మెలుగుతున్నది. కావున ఈరోజు జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం ఎంతో శుభపరిణామం అని తహసిల్దార్ మహమ్మద్ నజీర్ తెలిపియున్నారు. ఈ రెవెన్యూ దినోత్సవం రోజున రెవెన్యూ ఉద్యోగులలో ..ఉత్తమ ప్రతిభ కనపరిచిన ...ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేయడం జరిగింది .అలాగే రిటైర్డ్ అయినా రెవెన్యూ ఉద్యోగులకు కూడా వారు చేసిన సేవలకు గుర్తుగా సన్మానించడం జరిగింది. ఈ రెవెన్యూ దినోత్సవం కార్యక్రమానికి శు క్రవారం తహసిల్దార్ కార్యాలయంలో అందరూ రెవెన్యూ సిబ్బంది పాల్గొని రెవెన్యూ దినోత్సవం కార్యక్రమం జయప్రదం చేయడం జరిగి నది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శికి ఆత్మీయ వీడ్కోలు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్** మండల కేంద్ర మైన పెండ్లిమర్రి పంచాయతీ కార్య దర్శికి పలువురు నాయకులు, అధికా రులు సచివాలయ సిబ్బంది సాదర వీడ్కోలు పలి కారు. పెండ్లిమర్రిలో పంచాయతీ కార్య దర్శిగా పనిచేస్తున్న వీరపు లక్ష్మీపతి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్య క్రమంలో పలువురు నాయకులు, అధికా రులు, తోటి సిబ్బంది మాట్లాడుతూ, గత 23 సంవత్సరాలుగా మండలంలోని పలు పంచా యతీలలో పనిచేసి, చేసిన ప్రతిచోట ప్రతి ఒక్కరికి పక్షపాత ధోరణితో కాకుండా మంచి మనసుతో పనులు చక్కబెట్టారని అధికారులం దరిలో తలలో నాలుకలా ప్రవర్తించారని ఏ వ్యక్తిని ఇబ్బంది పెట్టకుండా వచ్చిన ప్రతి వ్యక్తి సంతృప్తికరంగా వెళ్లటం చూసేవారమని అలాంటి వ్యక్తి ఇప్పుడు బదిలీపై ప్రక్క మండ లానికి వెళుతుండటం బాధనిపిస్తోందని, అయినా ఉద్యోగికి బదిలీలు తప్పనిసరి కాబ ట్టి రాజీపడక తప్పదని పేర్కొన్నారు. కార్య దర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ, 23 సంవత్స రాలుగా మండలంలోని ప్రతి పంచాయతీలో అందరికీ తెలిసిన వ్యక్తిగా ఉండటం అదృష్ట మని నాకు సహ క రించిన ప్రతి సర్పంచ్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదా లనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి, ఇంచార్జ్, ఈఓపిఆర్డీ. గంగులయ్య చెర్లోపల్లి సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డి, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లా రెడ్డి, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ నాగమల్లా రెడ్డి, పాత సంగటిపల్లె సర్పంచ్ భర్త మనో హర్ రెడ్డి, వెల్లటూరు సర్పంచ్ నాగార్జునరెడ్డి, పలువురు పంచాయతీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తారక్ నాథ్ వర్ధంతి

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పులివెందుల మేజర్ న్యూస్ పులి వెందుల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ (మెయిన్) లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వ్యవస్థాప కులు కామ్రేడ్ తారక్ నాథ్ 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 10 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు లోకల్ సెక్రటరీ లు మహమ్మద్ రఫీ,అన్వేష్ రెడ్డి, జిలాని బాషా, గంగాధర్ రావు,ఓబులేసు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారక్ నాథ్ బ్యాంక్ ఉద్యోగులకు, వినియోగదారు లకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో విజయ లక్ష్మి, శిరీష, శ్రీలేఖ, మౌనిక,రాఘవేంద్ర రెడ్డి, చంద్ర ముల రెడ్డి, రాజశంకర్ రెడ్డి, చాంద్ బాషా, మనోజ్,కార్తీక్ పాల్గొన్నారు.



# నోటు పుస్తకాల వితరణ చేసిన సంటెమ్మ సేవా సంస్థ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరు మామిళ్ల మండలంలోని రాజసాహెబ్ పేట, యరసాల, కొండంగారిపల్లి, సిద్ధవరం, సూరి సిద్దు పల్లి, తోకలపల్లి ఎంపీపీ స్కూల్ పది పాఠశాలలకు దాదాపు 1500 నోట్ పుస్తకా లను కమ్మవారిపల్లికు చెందిన సంటెమ్మ సేవాసంస్థ నిర్వాహకులు జి.వి. రమణ (యూఎస్ఏ), జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన సంటెమ్మ సేవా సంస్థకు పాఠశాల తరఫున ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో కె. జనార్ధనరెడ్డి, చంద్రహాసరెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తన అప్పులను ప్రస్తావించిన ఎమ్మెల్యే... వారి అప్పుల సంగతేమిటి ?

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తన అప్పులను ప్రస్తావించిన ఎమ్మెల్యే... వారి అప్పుల సంగతేమిటని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను అప్పులు తీసికొని ఇబ్బంది పెడుతున్నానని ఎమ్మెల్యే ఆరోపించారని ఆయన దృష్టికి వచ్చిన వారితో ఎంత మొత్తం తాను చెల్లించాలో తెలపాలని కోరారు. తాను తక్కువ మొత్తంలో సంవత్సర కాలం లోపు చేసిన అప్పులను ప్రస్తావించిన వారు దాదాపు గత 18 సంవత్సరాల క్రితం నుండి చెల్లించాల్సిన అప్పుల సంగతి మరిచారా అని ప్రశ్నించారు. ఎస్ఎస్ మాల్ విషయంలో ఎమ్మెల్యే తనయుడు చేసిన అప్పుల వలన ఆర్యవైశ్యులు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే అనుచరుడు ఒకరు వీరి కోసం అతని ఇంటిని తనఖా పెట్టి ఇంటిని కోల్పోయాడని, ఇంకా చాలా మంది దగ్గర ఎమ్మెల్యే కుటుంబం అప్పు చేసిందని, గత ఎన్నికల్లో వారే వరదరాజులరెడ్డి గెలుపుకు కృషి చేశారని వివరించారు. డిఎడబ్ల్యూ కళాశాల వ్యవహారంలో వరద రాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండారెడ్డికి 2 ఎకరాల భూమి లభించిందని ఆరోపించారు. ఆర్థిక లావాదేవీల కారణంగా శివగణేష్ అనే ఆర్యవైశ్యునిపై కొండారెడ్డి హైదరాబాద్‌లో దాడి చేస్తే, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది వాస్తవం కాదా అన్నారు. ప్రొద్దుటూరులో ఆర్థిక లావాదేవీల కారణంగా ఇ.వి. సుధాకర్ రెడ్డిపై దాడి చేశారని గుర్తు చేశారు. వరదరాజుల రెడ్డి మనుమడు అమల్ రెడ్డి అపర్ణా కన్ స్ట్రక్షన్‌లో అతనికి సంబంధం లేకుండా ఫ్లాట్లు విక్రయించారని ఆరోపించారు. సుందరాచార్యుల క్లబ్ కు సంబంధించిన మొత్తాన్ని ఎమ్మెల్యే వరద టౌన్ బ్యాంకు నుంచి



డ్రా చేసుకుని నేటికి ఆ మొత్తం వడ్డీతో సహా 1 కోటి రూపాయలకు చేరిందని, అది ఎవరి వద్ద వుంది, ఎవరు చెల్లిస్తారో తెలపాలన్నారు. ఎస్ఎస్ మాల్ విషయంలో మున్సిపాలిటీకి 5 కోట్ల 70 లక్షలు చెల్లించాలని, ఆ మొత్తం చెల్లించకుండా అక్కడ రూముల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తారా అని ప్రశ్నించారు. బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఎస్సీలకు ప్రభుత్వం ద్వారా సంక్రమించిన భూమిని వారు విక్రయిస్తే అది లీగలైజ్ కాదని తెలిసి, తాను లీగలైజ్ చేస్తానని కొండారెడ్డి డబ్బు తీసుకున్నట్లు ఆరోపించారు. వీటన్నిటికి ఎమ్మెల్యే సమాధానం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, గరిశపాటి లక్ష్మిదేవి, సుబ్బారెడ్డి, గోపవరం ఉప సర్పంచి బీరం రాఘవేంద్ర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు, కాశయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిచే రవాణా శాఖ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు రవాణా శాఖ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు ఏమన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నార అని రవాణా శాఖ కార్యాలయానికి పని మీద విచ్చేసే ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రవాణా శాఖ కార్యాలయానికి పని మీద విచ్చేసే ప్రజల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ం

## శ్రీ వినాయక ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థకు డాక్టరేట్

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ వినాయక ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థకు డాక్టరేట్ పట్టా దక్కింది. ఆ సంస్థ అనేక రకాల సేవా కార్యక్రమాలను గుర్తించి అందులో రోజు పేదవారికి ఆకలి తీరుస్తున్న సందర్భంగా అమెరికన్ మెరిట్ కౌన్సిల్ వారు ఈ నెల 25వ తేదీన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ రవీంద్ర భారతీ నందు అమెరికా మెరిట్ కౌన్సిల్ వారి చేతల మీదగా శ్రీ వినాయక ఫౌండేషన్ పౌండర్ దీటి గోపాల కృష్ణయ్యకి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు. ఈ సందర్భంగా దీటి గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.



దువ్వూరు వాసుకి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజలందరూ ఆయన సేవలును అభినందించారు.

## ఉపాధ్యాయులకు వీడ్కోలు

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ మాట్లాడుతూ—కొన్ని సంవత్సరాలుగా విద్యాబోధనలో విశేష సేవలందించిన రమేష్ రెడ్డి, జయలలిత, కృష్ణమోహన్, రఘునాథరెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాఠశాల సమగ్రాభివృద్ధికి సంపూర్ణసహాయ సహకారాలు అందించారని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో ఇతర పాఠశాలలకు ట్రాన్స్ఫర్ అయిన నలుగురు లింగాల హైస్కూలు ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులు, సహఉపాధ్యాయులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించి సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాలలో అత్యంత ప్రతిభావంతులైన శశిధర్, యశ్వంత్ రెడ్డి అనే విద్యార్థులకు వ్యాయామోపాధ్యాయులు రమేష్ రెడ్డి, టీచర్ జయలలిత దంపతులు ఐదువేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి వారికి అందజేశారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బలిజ నిత్య అన్నదాన సంఘం అధ్యక్షునిగా అశోక్ రాయల్

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని స్థానిక బలిజ అన్నదాన సత్రం నందు నేడు శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగ నిత్య అన్నదాన సంఘం అధ్యక్షునిగా నేడు దరిమిశెట్టి శ్రీనివాస రాయల్ (అశోక్) ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు బలిజ సంఘం నాయకులు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి బలిజ సంఘం నాయకులు, బంధువులు అభిమానులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ,జిల్లా బలిజ సంఘం నాయకులు రానున్నట్లు తెలిపారు



## హనుమంత వాహనంలో భక్తులకు దర్శనం ఇచిన్న శ్రీనివాసుడు



**బద్వేలు మేజర్ న్యూస్.** బద్వేల్ పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహితం శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం పంచమా వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం హనుమంత వాహనం పైన పురవీధులలో భక్తులు స్వామివారు దర్శనం ఇచ్చారు, అడుగడుగునా స్వామివారికి పలువురు భక్తులు మంచినీరు వారు పోసి కొబ్బరికాయ సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు వల్ల%శీ% కొండు వెంకటరమణ,జి, అంకయ్య, పెంచల రెడ్డి, సిద్దయ్య, బాలిరెడ్డి అంకయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, బండారు సురేష్ బాబు, కుప్పం సుధాకర్, అనీత్ సిరిగిరి నారాయణ, భార్గవ్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు

## ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఉచిత బస్సులు

### బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్

**బద్వేల్ మేజర్ న్యూస్..**నేడు ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు విద్యార్థులు ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సంకల్పంతో ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి భారత దేశంలోనేఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక గుర్తింపు రావాలని సంకల్పంతో వైజాగ్‌లో 5 లక్షల మంది ప్రజలతో యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేడు బద్వేలు పట్టణములోని వీరారెడ్డి గారి కాలేజీ నందు జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమం కొరకు ఉదయం 6 గంటల నుండి వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ నందు నిర్వహించే కార్యక్రమానికి వచ్చే వారి కోసం యోగాంధ్ర కార్యక్రమానికి చేరుకునేందుకు పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి ఉచిత ఆర్టీసీ బస్సులకు బ్యానర్ ను ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు బద్వేల్ పట్టణంలో ఉచితంగా తిరుగుతూ ఉంటాయి అని ఈ బస్సు లను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా మనవి చేస్తున్నామన్నారు.



**బస్సులు తిరుగు రూట్ వివరములు:**

1) ఎరుకల బావి(సిద్ధవటం రోడ్) – నాలుగు రోడ్ల సెంటర్ – వీరా రెడ్డి కాలేజ్

2) సాయి ఫంక్షన్ హాల్(పాత పోరుమామిళ్ళ రోడ్) – నాలుగు రోడ్ల సెంటర్ – వీరా రెడ్డి కాలేజ్

3) మడకలవారి పల్లె రోడ్ – నాలుగు రోడ్ల సెంటర్ – వీరా రెడ్డి కాలేజ్

4) ఫంక్షన్ హాల్(విజయమ్మ గారి కళ్యాణ మండపం) – వీరా రెడ్డి కాలేజ్ వరకు ఉచిత బస్సులను ఏర్పాటు చేశామని మీ అవకాశాన్ని సర్జరీ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు..

# సోలార్ రూఫ్ టాప్ నిర్మాణముతో గృహాలకు ఉచిత విద్యుత్ ను సదినియోగం చేసుకోండి..!

## సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లులు ఉండవు"

## జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ

బద్వేల్, మేజర్‌న్యూస్ : సోలార్ రూఫ్ టాప్ తో గృహాలకు ఉచిత విద్యుత్ ను సదినియోగం చేసుకోవడం వల్లసోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లులు బాధ తగ్గుతుందనిజిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్ రమణ తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం నందు ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద గృహాలకి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మీ విద్యుత్ మీరే ఉత్పత్తి చేసుకోవడం వలన విద్యుత్ బిల్లులు పెరుగుతాయన్న అపోహలు ఉండవుఅనిమీ ఇల్లు ఒక విద్యుత్ ఉపకేంద్రం అవుతుంది, మన విద్యుత్ మన ఇంటి నుండే ఉత్పత్తిఅవుతుందంటే అది మనకు గర్వకారణమ న్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద గృహాలకి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పై అవగాహన కల్పించుటలో భాగంగా ఈరోజు వైస్సార్ కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్ రమణ బద్వేల్ లోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో బ్యాంకర్లు, విక్రేతలు, ప్రజలతో సమావేశం నిర్వహించి సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఉచిత విద్యుత్ పొందుట గురుంచి కింద విధంగా తెలియచేసారు. ఉచిత విద్యుత్ పొందాలనుకుంటున్నా రా, అతి తక్కువ నిర్మాణ వ్యయం కేవలం రూ. 8000లు చెల్లించండి ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి, కేవలం 16000 చెల్లించండి రెండు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి, కేవలం 21000 చెల్లించండి మూడు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండని తెలి యచేశారు. సోలార్ రూఫ్ టాప్ పథకం వలన అనేక ప్రయోజనాలున్నాయని తెలియచేస్తూ మొత్తం ఖర్చులో తక్కువ ప్రారంభ పెట్టుబడితో వినియోగదారుడు చిన్న భాగాన్ని మాత్రమే ప్రారంభంలో చెల్లించాల్సి ఉంటుంది, ఇది చాలా మందికి అందుబాటులో ఉండేలా చేస్తుందిని తెలియచేసారు. తక్కువ వడ్డీ రేటుతో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.25% సబ్సిడీ వడ్డీ రేటుతో రుణాలను అందిస్తున్నాయి. ఇది చాలా తక్కువ వడ్డీ రేటు. ఈ ఋణం కేవలం 5 సంవత్సరాలలో తీరిపోతుంది. ఈ రుణానికి సంభందించిన నెలసరి ఇన్‌స్టాల్‌మెంట్ సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ద్వారా సుమారు చెల్లించ వచ్చు. జీవితాంతం ఉచిత విద్యుత్ వస్తుంది అంతేకాకుండా మిగులు విద్యుత్ కు రెండు రూపాయల తొమ్మిది పైసలు వంతున తిరిగి సంస్థ మీకు డబ్బులు చెల్లిస్తుందని



వివరించారు. బ్యాంకులు నేరుగా విక్రేతకు చెల్లించడం వల్ల లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుంది. సోలార్ నిర్మాణము పూర్తయిన తరువాత, సబ్సిడీ మొత్తం మీ బ్యాంకు ఖాతాకు 30 రోజులలోపు జమ చేయబడుతుంది. ఈ సబ్సిడీ మొత్తం అంత సుమారు 98000 రూపాయలు మీకు మిగిలిపోతుందిని దీని ద్వారా కొంత ఆర్థిక స్తిరత్వం ఉంటుందని తెలియచేసారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనం నేరుగా వినియోగదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని, అవసరమనుకుంటే ఇ డబ్బుతో బ్యాంక్ రుణ భారాన్ని తగ్గించుకోవచ్చని తెలియచేయశారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ప్రాజెక్టు వ్యయం పై 90% బ్యాంకులు ఎటువంటి పూచీకత్తు లేకుండా శిబిల్ రేటింగ్ బట్టి ఎటువంటి ప్రయాసలు లేకుండా ఓకె రోజులో వేగ వంతంగా ఋణము మంజూరుచేస్తున్నారని తెలియ చేసారు. తదుపరి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుచేసుకున్న వినియోగదారులు తమ అనుభవాల గురుంచి మాట్లాడుతూ మాకు నెల వచ్చింది కరెంట్ బిల్ కట్టాలన్న ఆలోచనే లేదని, 99% సోలార్ రూఫ్ టాప్ పై సమస్యలు లేవని మరియు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకొని ఉచిత విద్యుత్ పొందాలని తెలియచేసారు. తదుపరి ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ పై కరపత్రాలు అందించారు. ఈ సమావేశంలో బ్యాంకర్లు, నెడ్ కాప్ డెవెలెప్మెంట్ ఆఫీసర్ యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళయప్ప, అసిస్టెంట్ ఇంజనీర్లు బద్వేల్ పట్టణ ప్రజలు, విక్రేతలు తదితరులు పాల్గొన్నారు.

# బేతాయపల్లి, రాచాయపేట రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## సహాయ వ్యవసాయ అధికారి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలంలోని బేతాయపల్లి, రాచాయపేట రైతు సేవా కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా బద్వేల్ సహాయ సంచాలకులు ఎం నాగరాజ తనిఖీ చేశారు. ఆయన కార్యాలయంలోని పలురకాల రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారని వారు తెలిపారు. రైతులకు ఎంత అవసరమో యూరియా, డిఎపి వంటి రసాయనిక ఎరువులు అవసరాలను గుర్తించడం జరిగింది. ఈ రైతు సేవా కేంద్రం లలో తక్షణం యూరియా ఇండెంట్ పెట్టమని సిబ్బందిని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద లబ్ది పొందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.అలాగే పెండింగ్ లోఉన్న ఫార్మర్ ఈకేవైసి నీ 21.6.25 సాయంత్రం లోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండి అన్నదాత సుఖీభవ కొరకు ఆధార్ కార్డు ద్వారా రైతుల అర్హత తెలియజేసి సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలి.అర్హుల జాబితా లో పేరు లేకుంటే కారణాలు సదరు రైతుకు తెలియజేయాలి..రైతులు అసంతృప్తి కి లోనుకాకుండా చూడాలి.ఈ గ్రామాలలో సజ్జ పంట సాగులో ఉంది.యూరియా డిమాండ్ ఉంది.త్వరలో రైతు సేవా కేంద్రం లలో అందుబాటులో ఉంచడం జరుగుతుంది.అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి గలిజర్ల శివయ్య,మల్లెం కొండయ్య వారి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ అర్హతలను స్వయంగా పరిశీలించడం జరిగింది. వివిధ రకాల సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబం లబ్ది వర్తింపు కు కృషి చేస్తామని, రైతుల సందేహాలను రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు నివృత్తి చేస్తారని కావున రైతులు రైతు సేవా కేంద్రం లో సంప్రదించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఎపిఎం జి ప్రకాష్ సిబ్బంది సుప్రియ,చిట్టి, రైతులు పాల్గొన్నారు.

# యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 2014లో ఐక్యరాజ్యసమితి యోగాను స్వీకరించిన తర్వాత జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే యోగాకు గుర్తింపుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటారు. యోగా వ్యాయామాలు శారీరక మరియు మానసిక శ్రేయస్సుకు గణనీయమైన ప్రయోజనాలను చూపించాయి కాబట్టి పురాతన భారతదేశంలో ఉద్భవించిన ఈ వెల్నెస్ అభ్యాసాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం యుఎన్ఓ ద్వారా ముఖ్యమైనదిగా పరిగణించబడింది. యోగా దినోత్సవానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 2014 యుఎన్ఓ ప్రసంగంలో చొరవ తీసుకున్నారు. మరియు సంబంధిత తీర్మానానికి విస్తృత ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభించింది, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాలు దీనికి మద్దతు ఇచ్చాయి , అక్కడ అది ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తదనంతరం, న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్ మరియు న్యూఢిల్లీతో సహా ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 21 జూన్ 2015న విజయవంతంగా జరుపుకున్నారు.

**యోగా అంటే ఏమిటి మరియు మనం దానిని ఎందుకు జరుపుకుంటాము?**

యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం. 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది మరియు దీని అర్థం చేరడం లేదా ఏకం చేయడం, ఇది శరీరం మరియు చైతన్యం యొక్క ఐక్యతను సూచిస్తుంది. నేడు దీనిని ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆచరిస్తున్నారు మరియు ప్రజాదరణ పెరుగుతూనే ఉన్నారు. దాని సార్వత్రిక ఆకర్షణను గుర్తించి, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యం. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేసే ముసాయిదా తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది మరియు రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనరల్ అసెంబ్లీ 69వ సెషన్ ప్రారంభోత్సవంలో తన ప్రసంగంలో ప్రవేశపెట్టారు, దీనిలో ఆయన ఇలా అన్నారు. యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి. యోగా మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది ... మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సమగ్ర విధానం. యోగా కేవలం వ్యాయామం గురించి కాదుబీ ఇది మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఒక మార్గం. వ్యక్తులు మరియు



జనాభా ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడం మరియు మంచి ఆరోగ్యాన్ని పెంపొందించే జీవనశైలి విధానాలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యత" అని తీర్మానం పేర్కొంది. ఈ విషయంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ తన సభ్య దేశాలను తమ పౌరులు శారీరక నిష్క్రియాత్మకతను తగ్గించడంలో సహాయం చేయాలని కోరింది, ఇది ప్రపంచవ్యాప్తంగా మరణానికి ప్రధాన పది కారణాలలో ఒకటి మరియు హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్ మరియు మధుమేహం వంటి అంటువ్యాధి కాని వ్యాధులకు కీలకమైన ప్రమాద కారకం. కానీ యోగా అనేది శారీరక శ్రమ కంటే ఎక్కువ. దాని అత్యంత ప్రసిద్ధ అభ్యాసకులలో ఒకరైన దివంగత బికెఎస్ అయ్యంగార్ మాటల్లో చెప్పాలంటే, "యోగా రోజువారీ జీవితంలో సమతుల్య వైఖరిని కొనసాగించే మార్గాలను పెంపొందిస్తుంది మరియు ఒకరి చర్యల పనితీరులో నైపుణ్యాన్ని ప్రసాదిస్తుంది.


**2025 థీమ్: యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్**

ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం "ఒకే భూమికి యోగా, ఒకే ఆరోగ్యం" అనే ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుంది. యోగా శరీరాన్ని బలపరుస్తుంది, మనస్సును ప్రశాంతపరుస్తుంది మరియు రోజువారీ జీవితంలో అవగాహన మరియు బాధ్యతను పెంచుతుంది. ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుంది. మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో, మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తాము, ఇది వసుధైవ కుటుంబకం – ప్రపంచం ఒక కుటుంబం అనే శాశ్వత భారతీయ తత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

**ప్రొద్దుటూరులో నేటి కార్యక్రమాలు**

యోగా డేలో సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం, అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్, నామా ఎరుకలయ్య ఆశ్రమంలో మూడు ప్రాంతాలలో ఉదయం 6:30 నిమిషాల నుండి 8:00 గంటల వరకు యోగాను నిర్వహిస్తున్నారు.

# లింగాల మండలంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ ఈశ్వరయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ, తహసిల్దార్ వ్యవస్థకు ప్రాచీన చరిత్ర ఉందని గుర్తుచేశారు. నవాబు తానీషా కాలంలో కంచర్ల గోపన్న తహసిల్దార్‌గా పనిచేశారని, ఆయన భద్రాచలం రామాలయ నిర్మాణానికి ప్రజల పన్నులతో వచ్చిన ధనాన్ని వినియోగించారని చెప్పారు. గోపన్నకుళ్ల కథ ఆధారంగా ఆయన రామదాసుగా ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా తన ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను ఆయన పంచుకున్నారు. రెవెన్యూ శాఖను పంచాయతీరాజ్ శాఖలో విలీనం చేయడం వల్ల 2002లో పలు రికార్డుల గందరగోళం ఏర్పడిందని, ఆ సమయంలో రైతుల ప్రయోజనాల కోసం పోరాడాల్సి వచ్చిందని వివరించారు. మండల సర్వేయర్ పార్వతి మాట్లాడుతూ, తొడర్ మల్లు కాలం నుండి భూముల సర్వే విధానం ఎలా మారిందో వివరించారు. ప్రస్తుతం టేపులు, జీపీఎస్, రోవర్ వంటి ఆధునిక పరికరాలతో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. రీ సర్వేలో ఎదురవుతున్న సమస్యలపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఉప తహసిల్దార్ నరేంద్ర మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ద్వారా 64 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామని, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులతో శాంతంగా మాట్లాడి, వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా 30 సంవత్సరాల పాటు వీఆర్వోగా సేవలందించి పదవీ విరమణ పొందిన మహేశ్వర్ రెడ్డిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా డేను విజయవంతం చేయండి ఎంపీడీవో మహబూబ్ బి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా కలసపాడు మండలంలో 105 మెన్యువల్ యోగా కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు జరుగునని ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించామని ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ప్రజాప్రతినిధులు ఎస్ హెచ్ జి మెంబర్స్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమం సజావుగా జరిగేటట్లు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి అని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు

# నేటినుండి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ కౌన్సెలింగ్




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సివిల్, మెకానికల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్, కెమికల్, మెటలర్జీ, కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిప్లొమా కోర్సులలో ప్రవే శాల కొరకు నేటినుండి జరగనున్న పాలిసెట్ ప్రవేశం కౌన్సిలింగ్‌కు విద్యార్థు లను అవ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. వి. సుబ్బారావు తెలిపారు. ఈ పాలి టెక్నిక్ నందు ప్రవేశం కోరు విద్యార్థులు మా పాలిటెక్నిక్ కోడ్ MYDKను ఎం పిక చేసుకొని (బ్రాకెట్ నందు పొందుపరిచిన) తగిన కోర్సులను ఎంచుకోవచ్చు నన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిరంతర, ప్రత్యేక మరియు వ్యక్తిగత పర్య వేక్షణ ఈ పాలిటెక్నిక్ విశిష్టత. మొదటి సంవత్సరంలోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ డిప్లొమాలో రాష్ట్రంలోనే ప్రధమ ర్యాంకు సాధించిన మా విద్యార్థి పి. అనంతసేన.విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కలదని. ప్రభుత్వ నియమనిబంధనల మేరకు స్కాలర్షిప్ మరియు ఫీజ్ రియంబర్స్మెంట్ కూడా కలదని. విద్యార్థినీ విద్యార్థులు పై సౌకర్యములను వినియోగించుకొని సరి అయిన విద్యను అభ్యసించి బంగారు జీవితాన్ని పొందగలరని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి సుబ్బారావు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత ప్రాకారోత్సవం భక్తీ శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆలయంలో వాసవి మాతను పీఠంపై అలంకరించి ప్రాకారోత్సవం చేశారు. అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పటించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ దినోత్సవ వేడుకలో ప్రోటోకాల్ లేని వ్యక్తి స్టేజిపై ప్రత్యక్షం

చూసి చూడనట్లు వ్యవహరించిన ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ
కార్యక్రమానికి పిలిచి అవమానించారంటూ అట్లూరు ఎంపీపీ రమాదేవి ఆవేదన
ఎందుకు వివక్ష ఎస్సీ మాదిగననా...? పై అధికారులు చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్






**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వం, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా అట్లూరు మండల తహసీల్దారు కార్యాలయ ఆవరణంలో రెవెన్యూ దినోత్సవ వేడులను అట్లూరు మండల ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు తెలియజేయడంతో వారు కార్యక్రమానికి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి అధికారుల పిలుపు మేరకు అట్లూరు మండల ఎంపీపీ రమాదేవి హాజరయ్యారు కానీ అక్కడ కార్యక్రమంలో ఎంపీపీకి ప్రోటోకాల్ పాటించకుండా స్టేజ్ మీదకు పిలవకపోవడంతో ఆమె వెనుదిరిగి వెళ్లిపోయారు ఎంపీపీ వెళ్లిపోయిన కొద్దిసేపటికే ప్రోటోకాల్ లేని వ్యక్తి స్టేజి పైకి వచ్చి కూర్చున్నా కూడా చూసి చూడనట్టు ఏమాత్రం సంబంధమే లేదన్నట్టుగా ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ వ్యవహరించారని నేను ఒక ఎంపీపీని నన్ను స్టేజ్ పైకి పిలవకుండా ఏ ప్రోటోకాల్ లేని వ్యక్తి స్టేజ్ పై కూర్చున్నా కూడా ఎందుకు మౌనంగా ఉన్నారు ఎందుకు నాపై ఇంత వివక్ష చూపిస్తున్నారని నేను ఎస్సీ మాదిగననా ఎస్సీ మాదిగ కులంలో పుట్టడం నా తప్పా అంటూ వాపోయారు కులానికి మర్యాద ఇవ్వకుంటే కనీసం పదవి కన్నా ఇవ్వరా అంటూ ప్రశ్నించారు ఈ విషయంలో పై అధికారులు కలుగజేసుకొని ప్రోటోకాల్ పాటించని అధికారిపై చర్యలు తీసుకోవాలని అట్లూరు ఎంపీపీ రమాదేవి కోరారు ఈ విషయమై ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ ను నేటి దినపత్రిక సూర్య వివరణ కోరగా నేను ఎవరిని స్టేజి పైకి పిలవలేదని ప్రోటోకాల్ కోసం ఎవరికి కూడా పిలుపు ఇవ్వలేదని ఈ విషయంలో నాకు సంబంధమే లేదని తెలిపారు

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం


రాష్ట్ర స్వర్ణకార సంఘం అద్యక్షులు..కర్రి వేణుమాధవ్
రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అద్యక్షులు..తాటికొండ రంగబాబు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జాతీయ ఓ.బీ.సీ. వ్యవహాల ఢిల్లీ ఇన్చార్జ్ కర్రి వేణు మాధవ్ ఇటీవల కారు ప్రమాదం నుండి కోలుకొని మళ్ళీ జనబాహుళ్యానికి వచ్చే క్రమంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆశీస్సులు తీసుకొనేందుకు గాను బ్రహ్మం గారి మఠం రావడం జరిగింది. అధికారులు దగ్గరుండి స్వామి, అమ్మవార్ల ధర్శనం చేయించి శుభాశీర్వచనం ఇవ్వడం జరిగింది. తదుపరి ఫిట్ పర్సన్ శంకరబాలాజీ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో మఠం అభివృద్ధి కొరకు చేపట్టిన కార్యక్రమాలు స్వయంగా వివరించడం జరిగింది. చుట్టూ రాతి ప్రహరీ గోడ,, గోవిందమాంబ అన్నప్రసాధ శాల నిర్మాణం, మరియు స్వామి, అమ్మ వార్ల కళ్యాణ మహొూత్సవ మండపం,, దేవాలయం చుట్టూ ఆక్రమణల తొలగింపు,, గ్రీనరీ పెంపొందించే కార్యక్రమం,, గత యాభై ఏళ్ళగా దేవాలయం ఆద్వర్యంలో ఉన్న బీడుభూమిలో పంట సాగు కొరకు బోర్లు వేయించి అందుబాటులో తీసుకురావడం తదితర వివరాలు తెలియజేసారు. ప్రస్తుత ప్రభుత్వ కాలపరిమితి పూర్తయ్యేసరికి మరింత అధునాతన వసతి గృహాలు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తున్నాట్లుగా తెలియజేసారు.

# రాయచోటి రూరల్ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్‌గా కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి





**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నమయ్య జిల్లాలోని రాయచోటి రూరల్ కు సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ గా శుక్రవారం వెళ్లారు ఈ సందర్భంగా ఆయనకు స్థానిక టిడిపి నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు అనంతరం టిడిపి నాయకులతో రాజకీయాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు